
01 page 28_01 page 28.qxd 27-03-2026 PM 10:55 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
28 మార్చి 2026 శనివారం పేజీలు 4

# జిల్లాలో జీరోవేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ అమలుకు కట్టుదిట్టమైన చర్యలు

**- స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్**

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధిః**



స్వర్ణంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న నిర్వహించనున్న జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ (వ్యర్థ రహిత సంస్థలు) థీమ్ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ ప్రభుత్వ కారా ్యలయం పాఠశాల, అంగన్వాడి కేంద్రం తదితర సంస్థల్లో సమగ్రంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను అదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుపై అధికారులతో కలెక్టర్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28 జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ థీమ్‌తో స్థిరమైన పారిశుద్ధ్య సంస్కృతికినాంది పలికే ఉద్యంగా భావించి కార్యచరణ చేపట్టాలని అధికారులను అదేశించారు. జిల్లాలోని ప్రతిసంస్థను వ్యర్థరహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వర్థాల వర్గీకరణలో వందశాతం అమలు మూలంలోని పరిష్కారం. ప్రతిగృహం ప్రతిసంస్థస్థాయిలోనే తడి పొడి ప్రమాదకర వ్యర్థాలను వేరుచేయడం తప్పనిసరి తడి వ్యర్థాలను కంపోస్టు కిట్‌లలో లేదా చెత్తను సంపద కేంద్రాల ద్వారా ప్రాసెస్ చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలి, పొడి వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపించి ఆదాయవనరులుగా మలచాలి. ప్రమాదకర వ్యర్థాలను విడిగా సేకరించి సంబంధిత సంస్థలకు అప్పగించాలి, ప్రతి ప్రభుత్వ సంస్థలో మౌలిక సదుపాయాలు తప్పనిసరి. మున్సిపల్, తహాశీల్దార్, ఎంపీడివో కార్యాలయాలు తమ సొంత నిధులతో సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచనలు ఇచ్చారు.

## అతివేగంతో..

# రోడ్డు ప్రమాదం..!

**: వ్యక్తి మృతి**





**కర్నూలు అర్బన్ మార్చి 27 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో వరుస రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఇటీవల జరిగిన ఘటనలు నగరంలో ప్రయాణ భద్రతపై ఆందోళనలను పెంచుతున్నాయి. నగరంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల ప్రకారం, నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన షేక్ తపాలా ఖాసిం భాష (45) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన కుమారుడి ఆరోగ్యం బాగోలేకపోవడంతో కర్నూలు నగరంలోని మాంటిస్సోరి ఇండస్ స్కూల్‌కు వెళ్లి పిల్లలను చూసి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎన్‌హెచ్44 రోడ్డులో బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న సమయంలో, కృష్ణానగర్ ఫ్లైఓవర్ సమీపంలో సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో అతని స్కూటీ (ఏపీ39 ఆర్ డబ్ల్యు 6964)ను లారీ(ఏపీ29 టీబీ4399) ఢీకొట్టింది. లారీడ్రైవర్ చిన్న నరసయ్య అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహ నం నడపడంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందిన ఖాసిం భాషను స్థానికులు ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్)కు తరలించగా, వైద్యులు పరిశీలించి సాయంత్రం 6:08 గంటలకు మృతిగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య షేక్ రిజ్వానా కు, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల హంద్రీ బ్రిడ్జిపై ముగ్గురు మృతి చెందిన ఘటన తర్వాత, మళ్లీ ఈ ప్రమాదం జరగడం ప్రజల్లో భయాందోళనలను మరింత పెంచింది. ముఖ్యంగా ఫ్లైఓవర్ నుంచి అతివేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్డు భద్రతను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

# పండగపూట..విషాదం..!



- స్నానాలకు తుంగభద్ర నదిలోకి వెళ్లి నలుగురు మృతి..
- ఆర్డీయస్ ఆనకట్ట దిగువ భాగంలో సంఘటన..
- కర్ణాటక నుండి పెళ్లికి వచ్చి విగతజీవులుగా మారిన వైనం..
- కేసు నమోదు.. పోస్టుమార్టంకు తరలింపు

**పెళ్లికి వచ్చారు.. సంతోషంతో గడిపారు.. వారు పెళ్లికి వచ్చిన గ్రామం పక్కనే తుంగభద్ర నది ఉండడంతో ఈతకు వెళ్లారు..ఆర్డీయస్‌ఆనకట్ట దిగువ భాగంలో నిండుగా నీరు ఉన్న ప్రాంతానికి వెళ్లారు.. ఒకరు తరువాత ఒకరు అందులో దిగారు.. కానీ బయటికిరాలేక పోయారు..లోపలకు మునిగి నలుగురు ఊపిరి ఆడక ఒక్కసారిగా మృతి చెందిన సంఘటన కోసిగి మండలం కందుకూరు గ్రామ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది.. పండగపూట అదీ శ్రీరామనవమి పండుగను చేసుకునే సమయంలో ఇలా జరగడం విచారకరమని పలువురు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.. వివరాలను పరిశీలిస్తే..**

**కోసిగి, మార్చి 27, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని కందుకూరు గ్రామంలో దాసరి తిరుపతయ్య అనే వ్యక్తి కుమారుడు ఆదిశేషు కు గత బుధవారం వివాహం జరిగింది.. ఈ వివాహంకు సమీపబంధువులు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా మాన్వీ తాలుకలోని కురిడి గ్రామానికి చెందిన పలువురు ఈ వివాహానికి వచ్చారు..బుధవారం పెళ్లి అయిపోవడంతో శుక్రవారం కర్ణాటక వాసులు దాసరి ఉమావతి(28), దాసరి రత్నమ్మ(28), దాసరి శివానంద(20), దాసరి మహంతేష్(20) ఒకే కుటుంబం వారు సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు..దీంతో శుక్రవారం మధ్యాహ్నం వారు కలసి కట్టుగా తుంగభద్ర నదిపై..

• వివరాలు 2లో





## మృతి.. బాధాకరం

**: స్నానాలకు వెళ్లి నలుగురు మృతి చెందడం బాధాకరం..**
**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి :**



కోసిగి మండలం కందుకూరు గ్రామ సమీపంలోని తుంగభద్ర నదిలో స్నానాలకు వెళ్లి నలుగురు కర్ణాటక వాసులు మృతి చెందడం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబందించి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన, మృతదేహాలను త్వరగా వారి స్వస్థలాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అదేశించారు. ఇక బంధువుల పెళ్ళికి వచ్చి నీటిలో మునిగి నలుగురు మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేసిన ఎంపీ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఈద్ మిలాప్ వేడుకలో పాల్గొన్న.. రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధిః**



పవిత్ర రంజాన్ మాసం ముగిసిన శుభ సందర్భంగా మత సామరస్యం, సోదరభావం వెలుగులు నింపుతూ విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఈద్ మీలాప్ వేడుక ఘనంగా నిర్వహించబడిది. ఈకార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయి మత సామరస్యం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే సందేశాన్ని అందించారు, కుల మత బేదాలకు అతీతంగా ఈద్ మిలాప్ వేడుకను నిర్వహించిన టీడీ జన్ధాన్ కృషిని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విలీనం పేరుతో..

# మగ్గం మౌనం చేయొద్దు

**: చేనేతల అస్తిత్వానికి ముప్పు స్వావలంబనను కాపాడాలని డిమాండ్**
**: చేనేతల ఐక్యతకు పిలుపునిచ్చిన బుట్టా రేణుక**



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 27, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలను ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో)లో విలీనం చేసే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, విలీనం పేరుతో మగ్గం మౌనం చేయొద్దు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ప్రాంతం చేనేతకు కేంద్రమని, "చేనేత అంటే ఎమ్మిగనూరు - ఎమ్మిగనూరు అంటే చేనేత" అనే స్థాయికి తీసుకువచ్చిన పద్మశ్రీ డాక్టర్ మాచాని సోమప్ప గారి దూరదృష్టి, కృషి ఫలితంగా ఏర్పడిన వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు వేలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచాయని ఆమె గుర్తు చేశారు. అలాంటి బలమైన వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో విలీనం చేయడం ద్వారా చేనేతల అస్తిత్వం, స్వావలంబన, ఆస్తులు ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేతల అభివృద్ధి పేరుతో వారి స్వతంత్రతను దెబ్బతీసే చర్యలను ఏ విధంగానూ..

• వివరాలు 2లో

## మంత్రి స్వగ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- మంత్రి బీసీ దంపతుల చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవం**
**- శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**



**బనగానపల్లె, మార్చి 27 ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శ్రీరాముడు సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, ఏకపత్నీవ్రతుడు అని పేర్కొన్నారు. ఎన్ని యుగాలు మారినా శ్రీరాముడి జీవితం సర్వకాలిక ఆదర్శమని, "ఒకే మాట, ఒకే బాణం, ఒకే సహధర్మచారిణి" అన్న విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామనవమి సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని ఆయన స్వగ్రామం యనకండ్లలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో ఈ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ వేడుకకు బనగానపల్లె ప్రాంతం నలుమూలల నుంచి భారీగా ప్రజలు, భక్తులు తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించి, భక్తిశ్రద్ధలతో తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కమ్మరచేడులో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆలూరు, మార్చి 27, ప్రబాతవార్త:**



ఆలూరు మండల పరిదిలోని కమ్మరచేడు గ్రామంలో జరిగిన శ్రీరామనవమి సంధర్భంగా జరిగిన శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవంలో నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి పాల్గొని శ్రీసీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనతంరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఎంపిపి నిధులు రూ.15 లక్షలతో పైపులైన్ మరియు కొళాయిలు వేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కమిటీ సభ్యులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి రంగమ్మ, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, జిల్లా కమిటీ, మండల కమిటీ, సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కరివేన గ్రామంలో కాపర్ వైర్లు, మోటార్ల దొంగలు హల్చల్..!?

**: భయాందోళనలో గ్రామీణ ప్రాంత రైతులు**
**: దొంగలపై పోలీసుల నిఘా ఉంచాలంటూ ఆవేద**
**: గ్రామ రైతులు ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తా**
**ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి**

**ఆత్మకూరు మార్చి 27 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కరివేన గ్రామ పొలాల లో ఉన్న మోటార్ల వద్ద విద్యుత్ కాపర్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కరివేన గ్రామ శివారులోని ఆర్టీవో ఆఫీస్ వెనక గల పొలాలలో సుమారు 30 విద్యుత్ మోటార్ల వద్ద దొంగలు వైర్లు కత్తిరించుకొని ఎత్తుకెళ్లారు. దీంతో రైతులు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు వెంటనే ఆత్మకూరు అర్బన్ ఓ.మహేశ్వర్ రెడ్డి, ఘటన స్థలాన్ని పరిశీలించారు. రైతుల పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేస్తూ వెంటనే కేసు నమోదు చేస్తానని రైతులకు భరోసా కల్పించారు అనంతరం కరివేన గ్రామ రైతులు మీడియాతో మాట్లాడుతూ పంటలు ఎండిపోకుండా బావిల నుంచి నీళ్ల పెట్టుకోవడానికి మోటర్లు బిగించుకున్నామని అయితే దొంగలు సుమారు 30 మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్లు కత్తిరించుకొని వెళ్లారని వాపోయారు . ప్రకృతి సహకరించక, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే మళ్లీ దొంగలు ఈ విధంగా రైతుల పొట్టలు కొడుతున్నారని తెలుపరు . దొంగలు వైర్లు ఎత్తుకు వెళ్ళిపోవడంతో ఒక్కొక్క రైతుకు సుమారు 5 నుంచి 6 వేల రూపాయలు ఖర్చవుతుందని 30 మంది రైతులకు సుమారు రూ. 1,50,000/వరకు ఖర్చయిందని తెలిపారు. అంతేకాక వైర్లు బిగించుకోవడానికి కొంత సమయం పడుతుందని ఆలోపు పంటలకు నీళ్ల పెట్టక పంటలు ఎండిపోయి దిగుబడి సరిగా రాదని తెలిపారు దొంగలపై పోలీసులు నిగా ఉంచి రైతులకు న్యాయం చేయాలని



రైతులు మీడియా ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి ని ప్రభాతవార్త వివరణ కోరగా... కరివేన గ్రామ పంట పొలాలలో మోటర్లు విద్యుత్ కాపర్ వైర్లు దొంగలు పడిన విషయాన్ని నా దృష్టికి ఆ గ్రామ రైతులు ఫోన్ ద్వారా సమాచారం అందించడం వెంటనే సిబ్బందితో కలిసి రైతుల పంట పొలాలు పరిశీలన చేశారు నాకు ఇంతవరకు ఏ ఒక్క రైతు కూడా ఫిర్యాదు ఇవ్వలేదని మీడియా ముఖంగా ఆత్మకూరు అర్బన్ సిఐ ఓ. మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు

## ధర్మానికి శ్రీరాముడు ఆదర్శం - కమిషనర్

**కర్నూలు మున్సిపల్, మార్చి27, ప్రభాతవార్తః**



ధర్మానికి శ్రీరాముడు ఆదర్శంగా నిలిచి సత్యం, న్యాయం, నీతి మార్గాలను సమాజానికి చూపించిన ఆయన చరితం నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుసో ్తందని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని పాతబస్తీ తెలుగు వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన శోభాయాత్రను కమిషనర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని ఆచరణలోని ధర్మం, సహనం, కర్తవ్య నిబద్దత ప్రతి ఒక్కరు జీవితంలో అవలంబించాల్సిన విలువలని పేర్కొన్నారు. కుటుంబ సామాజిక జీవనంలో నైతిక విలువలు పెంపొందినప్పుడే సమాజం శాంతి, అభివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్దలతో, ఐక్యతతో నిర్వహించడం ద్వారా సమాజంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీహార్ష, మాజీ కార్పొరేటర్ రంగస్వామి, కైప పద్మలత, నాయకులు, ప్రతాప్‌రెడ్డి, హనుమంతు, అనిల్, నవీన్, భార్గవ్, ప్రేమ్, నవీన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ

**బనగానపల్లె మార్చి 27 ప్రభాతవార్త :**



మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం నిన్నటి పురాణం కాదు.. ఆదర్శ జీవన వేదం

– గ్రామ గ్రామాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణం

**నందవరం, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీమహావిష్ణువు దశావతారాల్లో పరిపూర్ణ మానవావతారం, శ్రీరామావతారం, సాక్షాత్తు ఆ దేవాది దేవుడు సామాన్య మానవుడిగా జన్మించి కష్టనష్టాలను చిరునవ్వుతో స్వీకరించి ధర్మ సంస్థాపన చేసిన మహనీయుడు మర్యాదా పురుషోత్తముడు శ్రీరాముడు. అభిజిత్ లగ్నంలో అవతరించిన సూర్యవంశపు తేజం. శ్రీరాముడు చైత్ర శుద్ధనవమి నాడు పునర్వసు నక్ష త్ర యుక్త కర్కాటక లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు జన్మించాడు. పురాణాలు, జ్యోతిష ఖగోళ శాస్త్ర పండితుల పరిశోధనల ప్రకారం త్రేతాయుగంలో క్రీస్తు పూర్వం 5114 జనవరి 10వ తేదిన స్వామి జననం జరిగిందని ఓ అంచనా చైత్ర శుద్ధ నవమిని పురస్కరించుకొని గ్రామ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాలకు నూతన పట్టువస్త్రాలను కట్టించి కళ్యాణ పీఠిక పై కూర్చోబెట్టి రామనామంతో పూజలు వేదమంత్రాలతో పురోహితులు శ్రీతారాములకు కళ్యాణం చేపడతారు. ఈసందర్భంగా పురోహితులు శ్రీధర్ స్వామి మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం ఒక పురాణ ఘట్టం కాదు ఒక సంపూర్ణ జీవన పాఠం నేటి తరం యువతకు బంధాల పట్ల ఉండాల్సిన నిబద్ధతను అచంచలమైన విశ్వాసాన్ని గుర్తుచేస్తుంది. అన్నిటికన్న ముఖ్యంగా భాగస్వామి పట్ల పరస్పర గౌరవం. నమ్మకం ఉండాలని సూచిస్తుంది. ఇవన్ని ఉంటేనే సంసారజీవితం బాగుంటేనే సమాజంలో గౌరవం దక్కుతుందని తెలిపారు. అప్పటి నుండి



ఇప్పటికి శ్రీరామచంద్రుని నడవడికలో నడిచేందుకు మనమందరం భాగస్వాములు కావాలన్నారు. శ్రీతారాముల వేడుకలు నందవరం, పులిచింత, మాచాపురం, ఇభరామాపురం, కొట్టాల, నదికైరవడి టి చామలగూడూర్, గురజాల పెద్దకొత్తిలి, ముగతి హాలహర్వి, కనకవీడు పేట, పొనకలదిన్నె తదితర గ్రామాల్లో కళ్యాణం చేపట్టారు.

## సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి



**కర్నూలు మున్సిపల్, మార్చి 27, ప్రభాతవార్త:** సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని నగరపాలక సంస్థ మేనేజర్ చిన్నరాముడు అన్నారు. నగరపాలక సంస్థ అస్తిపన్ను, తాగునీటి కొళాయి చార్జీలు చెల్లించడానికి మిగిలింది మూడు రోజులే కావడంతో ప్రజలు ఆలస్యం చేయకుండా పన్నులు చెల్ ్లించాలని కోరారు. ప్రస్తుత ఆర్థికసంవత ్సరం ఈనెల 31తో ముగియనున్నందున అదేరోజు 50శాతం వడ్డీ రాయితీ అవకాశం సైతం ముగుస్తుందన్నారు. శుక్రవారం కల్లూరు వార్డు కారా ్యలయం, 84, 85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్, 61, 62 సచివాలయం, నగరపాలక కొత్త పాత కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. ఇప్పటి వరకు రూ.70.30 కోట్ల ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని మిగిలిన బకాయిలను ప్రజలు జాప్యం చేయకుండా చెల్లించాలని సూచించారు.

## కనకాద్రిపల్లెలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**కొలిమిగుండ్ల, మార్చి 27, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లెలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామప్రజల ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకుడు విర్ లక్ష్మీరెడ్డి దంపతులు సీతారామలక్ష్మణస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి స్వామివారి కళ్యాణ కార్యక్మమం అంగరంగవైభవంగా నిర్వహించారు. పాల్గొన్నవారు పుచ్చా వెంకటమల్లారెడ్డి, గ్రామసర్పంచ్ శివశంకర్, జి సి రాముడు, వి శివారెడ్డి, పెద్దిరెడ్డి, టి ఓబులేసు, వి చిన్నరామిరెడ్డి, గోనసాని మద్దిలేటి, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగప్ప, ఎంపీటీసీ పెద్దన్న, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం.. కనులారా చూసి తరించిన భక్తజనం



**మహానంది, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రంలో సీతారాముల కళ్యాణాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంరంగవైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం సీతారాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులను చేశారు. అనంతరం కళ్యాణవేదిక దర్శనకు మేళతాళాలతో తీసుకువచ్చారు. ముందుగా విశ్వేక్షేన అరాధన, పుణ్యాహవచనం, పీఠార్చన, కంకణదారణ, యజ్ఞోపవిత సమర్పణ అనంతరం వేదపండితులు రవిశంకర్ అవధాని నాగేశ్వరశర్మ, హనుమంతు శర్మ, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మల వేదమంత్రోచ్చరణ మధ్య మాంగళ్యధారణ, తలంబ్రాల కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణానికి దాతలుగా బెంగుళూరుకు చెందిన నారాయణ ప్రసాద్, కవిత దంపతులు, వారణాసి రాంమోహన్‌రావు, విజయలక్ష్మి అవ్వారు గౌరినాధ్ సరస్వతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణమహోత్సవంలో స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా చూసి తరించారు. సాయంత్రం నూతన వధూవరులను ప్రత్యేక పల్లకీలో ఆశీనులను చేసి గ్రామోత ్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఈవో మధు, సూపరింటెండెంట్స్ శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య అర్చకులు శరబయ్య ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

## రామనామ జపం.. భక్తిపారవశం

– శ్రీరామ చంద్రుని సేవలో ఉగ్రసేనారెడ్డి – భక్తిశ్రద్దలతో సీతారాముల కళ్యాణోత ్సవం



**అవుకు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త:** అవుకు పట్టణ ఆధ్యాత్మిక క్షేత్రంలో రామనామ స్మరణ మార్మోగింది. శ్రీరామనవమి పర్వదిన్నా పురస్కరించుకొని బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణ మహోత ్సవంలో అవుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి పాల్గొన్నారు. **ఆధ్యాత్మిక వైభవం:** వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ వేడుకలో ఉగ్రసేనారెడ్డి స్వయంగా పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్దలతో తలంబ్రాలు సమర్పించారు. లోక కళ్యాణార్థం జరిగిన ఈవేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే భక్తులందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక పులకింతకు లోనయ్యారు. ఆలయ కమిటీ వారు ఉగ్రసేనారెడ్డికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా శ్రీసీతారామ కళ్యాణం



**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సుంకులమ్మ వీధిలో ఉన్న ఈ సుంకులా పరమేశ్వరీదేవి ఉత్సవ మండపంలో శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కళ్యాణదాతలుగా భూమా మల్లిఖార్జునశెట్టి, బిలకంటి హరినాధ బాబు, కుటుంబ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు కలిసి శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు గుండంపాటి వేణుగోపాల శర్మ, దత్తయ్య శర్మ, కళ్యాణ క్రతువు నిర్వహించారు. కళ్యాణం అనంతరం పలువురు దాతల సహకారంతో 700 మందికి పైగా భక్తులకు పానకం, వడపప్పు, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్య క్రమంలో సుంకులా పరమేశ్వరీ దేవస్థానం కమిటీ చైర్మన్ డా.గుర్రాల రవికృష్ణ, కార్యదర్శి చిమా ్మ నాగన్న, ఉపాధ్యక్షులు యంచర్ల నరసింహయ్య, సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి కృష్ణ, కోశాధికారి బైగ్గారి చిన్న ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఓజా ప్రసాద్, బైగ్గారి సురేష్, మనోజ్, ఓజా సుబ్బయ్య (నాగిశెట్టి) తదితరులు పాల్గొన్నారు.

## అవుకులో గ్యాస్ సమస్య ఇంకెన్నాల్లో ?



**అవుకు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త:** అవుకు మండలంలో గ్యాస్ సీలిండర్ల కొరత తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందుల పడుతున్నారు. ఉదయం నుండి గ్యాస్ ఏజెన్సీల వద్ద భారీస్థాయిలో క్యూలో నిలబడుతూ గ్యాస్ సీలిండర్ల కోసం వేచిచుస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద పరిసి ్థతి మరింత ఆందోళనకరంగా మారింది. ఓటిపి వచ్చినప్పటికి సిలిండర్లు ఇవ్వడం లేదని పలువురు వినియోగదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమధ్య బ్లాక్ మార్కెట్ కూడ చురుగ్గా ఉంది. డోమెస్టిక్ సీలిండర్ రూ.965లు అయితే కొందరు ఏజెన్సీలు రూ.1800లు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. కమర్షియల్ గ్యాస్ కూడ దాదాపు రూ.2,050ల నుంచి రూ.2,800 వరకు విక్రయిస్తున్నారని సమాచారం ఉంది. గ్యాస్ కొరత కారణంగా వంట, హోటల్ రెస్టారెంట్‌లు, హాస్టల్, చిన్నవ్యాపారులపై ప్రభావం తీవ్రమైంది, గ్యాస్‌సిలిండర్లు బుక్‌చేసి 15 రోజులు అవుతున్నా సీలిండర్ రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి వచ్చింది. నాయకులు, అధికారులు గ్యాస్ కొరత లేదని చెప్తు ఉన్నారు. కానీ వాస్తవానికిపరిస్థితి భిన్నంగా ఉంది. ఈసమస్యను త్వరగా పరిష్కకరించాలని గ్యాస్ వినియోగదారులు కోరుకుంటున్నారు.

## సీతారాముల కళ్యానం కమనీయం



**ఆళ్లగడ్డ, మార్చి 27, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీకోదండరామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. ఆలయ ధర్మకర్త మధుసూధన్‌రెడ్డి, రాదమ్మల ఆధ్వర్యంలో పురోహితులు ఆలూరు రామకృష్ణమూర్తి శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరాముని తరుపున రామిరెడ్డిగారి రామభూపాల్‌రెడ్డి, ప్రమీళారెడ్డి, సీతాదేవి తరుపున వజ్రాల శివభరత్‌కుమార్, సురేఖలు ఉభయదారులుగా కూర్చున్నారు. వేదమంత్రాలలో స్వామి శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఈకళ్యాణోత ్సవం పట్టణంలోని పలు కాలనీలకు చెందిన భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయం కిటకిటలాడింది. కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం శ్రీసీతారాముల గ్రామోత ్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణమహోత్సవం

– ఎదురుపాడులో నేడు రథోత ్సవం



**కొత్తపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద ్దలతో జరుపుకున్నారు. మండలంలోని కొత్తపల్లి, ఎదురుపాడు, ముసలిమడుగు, గువ్వలకుంట్ల, శివపురం, కొక్కెరంచ మరియు అయా గ్రామాల్లోని ఆలయల్లో భక్తులు భక్తితో శ్రీరామనవమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎదురుపాడు గ్రామంలో సీతారామాలయంలో పురోహితులు హరికృష్ణ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని ఆంజనేయస్వామి దేవస్థానం శ్రీసీతారామ లక్ష్మణ ఆలయంలో పురోహితులు లక్ష్మీనరసయ ్య శర్మ, సీతారాముల కళ్యాణమహోత ్సవాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు గణపతిపూజ, అభిషేకాలు, కుంకుమార్చన జిలకర బెల్లం, మంగళవాయిద్యాల మధ్య సీతారాముల కళ్యాణమహోత్సవాలు భక్తుల సమక్షంలో కన్నులపండుగగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. కొత్తపల్లిలో సాయంకాలం సమయయంలో సీతారామ లక్ష్మణస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామపెద్దల సమక్షంలో మంగళవాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ నలుమూలల ఊరేగింపుగా తిరిగి భక్తులు కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**రుద్రవరం, మార్చి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణాన్ని భక్తులు ఒక పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ్మవారి శాల సమీపంలో గల పట్టాభి సీతారామస్వామి దేవస్థానం (చోలవేటి వారి దేవస్థానం)లో సీతారాముల వారి కళ్యాణం అర్చకులు విశ్వనాధశర్మ, రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. అలాగే బేస్త కాలనీలోని రామాలయంలో అర్చకులు వారనాసి గోపీశర్మ, శివస్వామి ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. అలాగే మండలంలోని అప్పనపలె ్ల, పెద్ద కంబలూరు గ్రామంలో మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయాల్లో కన్నులపండువగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యానం అనంతరం భక్తులకు శ్రీరామనవమి విశిష్టతను అర్చకులు తెలిపి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుది గడువు 31


: ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు..




**రుద్రవరం, మార్చి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తువ్వపల్లె సమీపంలో ఉన్నటువంటి ఆదర్శపాఠశాలలో 2026-27 విద్యాసంవత ్సరానికి 6వ తరగతి ప్రవేశాలకు ఈనెల 31 తేది వరకే ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుది గడువు ఈనెల 31వ తేదేనని అసక్తిగల విద్యార్థులు అన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా వెంటనే అప్లయి చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష ఆధారంగా ప్రవేశాలు నిర్వహించడతాయని ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లేదా 9849215838 ఫోన్‌నంబర్‌కు కాల్‌చేసి పూర్తిసమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

## ప్రశాంతంగా వేడుకలు నిర్వహించడం సంతోషదాయకం

– మంత్రాలయం సీఐ రామాంజులు



**మంత్రాలయం, మార్చి 27, ప్రభాతవార్త;** మండల పరిధిలోని వగరూరు గ్రామంలో కులమతాలకు అతీతంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం సంతోషదాయకమని మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ ఇదేవిధంగా కలిసి మెలిసి వేడుకలు జరుపుకున్నప్పుడే గ్రామంలో అందరూ సంతోషంగా ఉంటారన్నారు. ఈ వేడుకలను పురస్కరించకుని అశేష భక్తుల మధ్య రథోత్సవం నిర్వహించారు. తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**మద్దికెర, మార్చి 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని ఎస్సీ కాలనీలో ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఉదయం సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామంలోని వాడవాడలా సీతారాముని చిత్రపటంతో భజన బృందం ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఏళ్లిపోగుల నాగభూషణం భజన బృందానికి కండువాలతో సత్కరించారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి ప్రభోత్సవం



**హొళగుంద, మార్చి 27, ప్రభాతవార్త;** మండల పరిధిలోని సులువాయి గ్రామంలో వెలిసిన సీతా రామాంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం ప్రభోత్సవం కార్యక్రమం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు రంగస్వామి మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆలయంలో సీతారాముల వారికి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నైవేద్యాలను సమర్పించి మొక్కబడులు చెల్లించుకున్నారు. అనంతరం సాయంత్రం ప్రభోత్సవం కార్యక్రమంలో భాగంగా చిన్నరథంపై సీతారామాంజనేయులు, ఆంజనేయస్వామి విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పండగపూట..విషాదం..!

(మొదటి పేజీ తరువాయి ) : నిర్మిస్తున్న ఆర్డీయస్ ఆనకట్ట దిగువ భాగంలో నీరు స్వల్పంగా పారుతున్న ప్రాంతంలోబట్టలు ఉతుకుని, ఈత కొట్టాలని దగ్గరకు వెళ్లారు..అక్కడ లోతు ఎక్కవ ఉన్నట్లు వారికి తెలియదు..కానీ అందులో దిగాలని ఒకరుతరువాత ఒకరు దిగడంతోనే ఒక్కొక్కరు అందులో పడి ఊపిరి ఆడక మృతి చెందారు..విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటీనీ సంఘటన స్థలం చేరుకుని పుట్టితో గాలింపు చర్యలు చేపట్టారు..చాలా సేపటికి వారు శవాలుగా బయట పడ్డారు..ఈసంఘటనతో కందుకూరు గ్రామస్తులు ఆందోళన చెందారు..పెళ్లికి వచ్చి ఇలా విగతజీవులుగా మారడం అదీకాక ఒకే కుటుంబానికిచెందిన వారు కావడంతో పలువురు కన్నీటి పర్యంతమయ్యారు..కాగా సమాచారం అందుకున్న ఎస్ఐ రమేష్‌రెడ్డి, సిఐ మంజునాథ్ డి.ఎస్.పి భార్గవి నేతృత్వంలో తన సిబ్బందితో కలసి సంఘటన స్థలం చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.. అనంతరం వివరాలను సేకరించి శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు..

## విలీనం పేరుతో.. మగ్గం మౌనం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి ) : సహించబోమని స్పష్టం చేసిన బుట్టా రేణుక గారు, ప్రస్తుతం ఎమ్మిగనూరు సొసైటీలు సజావుగా నడుస్తున్నాయని తెలిపారు. ఎక్కడా తీవ్రమైన ఆర్థిక సమస్యలు లేని పరిస్థితిలో అప్పుల్లో ఉన్న ఆప్కోలో విలీనం చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం వెల్లడించాలని ప్రశ్నించారు.సొసైటీలలో లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మిగనూరులో తయారయ్యే చేనేత చీరలు గద్వాల్ బ్రాండ్ పేరుతో మార్కెట్లో గుర్తింపు పొందుతున్నాయని, బెడ్‌షీట్లు, టవల్స్ దేశవ్యాప్తంగా, విదేశాల్లో కూడా డిమాండ్ కలిగి ఉన్నాయని గుర్తు చేశారు. ఈ స్థాయికి వచ్చిన వ్యవస్థను బలహీనపరచడం అన్యాయమని అన్నారు.రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడా ఇలాంటి విలీన ప్రక్రియ జరగకపోయినా, ఎమ్మిగనూరులో మాత్రమే ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనికి కొంతమంది ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో చేనేతలందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలిచి తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇది రాజకీయ అంశం కాదని, వేలాది కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన కీలక సమస్య అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు సంబంధిత శాఖ మంత్రులను ఉద్దేశించి, ఎమ్మిగనూరు చేనేత సొసైటీలను ఆప్కోలో విలీనం చేసే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేనేతల అభివృద్ధి కోరుకుంటే సొసైటీలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని, విలీన చర్యలను పూర్తిగా విరమించుకోవాలని బుట్టా రేణుక స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కామార్తి నాగేషప్ప, జిల్లా చేనేత అధ్యక్షుడు ఎం.కే. శివప్రసాద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షుడు మీసాలబండ నీలకంఠ, 3వ వార్డు అధ్యక్షుడు చేనేత మల్లి, అలాగే చేనేత సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న రాష్ట్రస్థాయి వృషభాల బండలాగుడు పోటీలు

**పాములపాడు, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా నంద్యాల జిల్లా పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో ఈనెల 30న రాష్ట్రస్థాయి వృషభాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బండ్లమూరి వెంకటేశ్వర్‌రావు గ్రామపెద్దలు ఉన్నం రాము చౌదరి, రాగే రాముడు, జె బాలునాయక్, ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో పాల్గొన వృషభాల యజమానులు ఎంట్రీ ఫీజు రూ.800 చెల్లించి పేర్లు మోదుచేసుకోవాలని తెలిపారు. విజేతలుగా నిలిచిన వృషభాలకు మొదటి బహుమతిగా రూ.80 వేలు, రెండవ బహుమతి రూ.60 వేలు, మూడవ బహుమతిగా రూ.40 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతిగా రూ.10 వేలు, అరవబహుమతిగా రూ.8 వేలు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 9866052744, 6281655869, 9652782762 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## హెబ్బటంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**హొళగుంద, మార్చి 27, ప్రభాతవార్త;** మండలంలోని హెబ్బటం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశల సమీపంలో మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన స్థల ప్రాంగణంలో శుక్రవారం విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేపట్టారు. ప్రజా నాయకుడు తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, ముఖ్య అతిథులుగా హొళగుంద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సింగిల్ విండో చైర్మన్ హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి చేతులమీదుగా డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. హెబ్బటం గ్రామ ప్రజలకు ముఖ్యంగా గ్రామ యువకులు ఆ మహనీయుడు డా.బి.ఆర్.అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. భారతదేశ అభివృద్ధికి అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెబ్బటం దళిత సీనియర్ నాయకులు పక్కీరప్ప, సర్పంచ్ నరసప్ప, సవారప్ప, హెబ్బటం మల్లి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కెంచప్ప, దళిత సీనియర్ నాయకులు మల్లికార్జున, చిన్నహ్యాట దేవప్ప, కాళప్ప, సూగురు నాగేష్, మాణిక్యం షేక్షావలి, ఎంపీటీసీ ఉరుకుందు, గోవిందప్ప, శీనప్ప, రామంజి, కరువ రంగస్వామి, మాల శేఖర్, పెద్ద పక్కీరప్ప, గోసంగి సవారీ, బజారప్ప, నారాయణ, గాదిలింగ, ముసిలప్ప, తిప్పేరుద్ర, ఉసేని, తాయప్ప, బోరింగ్ సవారప్ప, ఇస్వీ శేఖన్న, తలారి ఈరప్ప, భీమ, తిక్కయ్య, బుడ్డా ఈరప్ప, తప్పిట మల్లి, గుడిసలి నాగరాజు, హెల్త్ నాగరాజు, హనుమంతు (జార్జ్), వరాల శేఖర్, చిన్నహ్యాట నాగరాజు, మార్లమడికి భాస్కర్, ఎర్రిస్వామి, గోవిందు, భారీ ఎత్తున హెబ్బటం గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## కమనీయం.. శ్రీ సీతారాముల కళ్యాణం


– నయనానందకరం.. శ్రీ సీతారాముల కళ్యాణం..



**మంత్రాలయం, మార్చి 27, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని పాత ఊరిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. శుక్రవారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీ ఆంజనేయస్వామికి, ఉత్సవమూర్తులు సీతారామ సహిత, లక్ష్మణస్వామి వారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు వంటి వివిధ పళ్ల రసాలు ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకం నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో పాంచరాత్ర ఆగమం ప్రకారం అసూరి సునీల్‌కుమార్ చార్యులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, గణపతిపూజ, కంకణధారణ చేసి మాంగళ ్యధారణ చేశరు. వరుడు తరపున భాస్కర ఆచార్యుల దంపతులు, వధువు తరపున బొంబాయి శివ దంపతులు కూర్చొన్నారు. అనంతరం మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీలు నడుమ శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను తిరుచ్చిపైన వేచింపజేసి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భీమాచార్లుయు, మధుసూదన చార్యులు, సూర్యనారాయణచార్లుయు, భాస్కరా చార్లుయు, శ్రీనివాస ఆచార్యులు, మంత్రాలయం మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, గోరుకల్ క్రిష్ణస్వామి, కురువ మల్లికార్జున, శివప్ప, టీడీపీ నాయకులు వరదరాజులు, గోల్డ్‌స్మిత్ నరసింహా, ఎంపీటీసీ నెక్కి వెంకటేష్, గ్రామ ప్రజలు, భక్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదిలో మంచి ఫలితాలు వచ్చిన వారికి నగదు ప్రోత్సాహం

– ఎమ్మార్పీఎస్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు చిత్తరంజన్‌దాస్



**మద్దికెర, మార్చి 27, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న ఎస్సీ మాదిగ విద్యార్థులకు శ్రీ బండారు తిమ్మయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు చిత్తరంజన్‌దాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మంచి మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి ర్యాంకు రూ.25 వేలు, 2వ ర్యాంకు రూ.20 వేలు, మూడో ర్యాంకు రూ.15 వేలు, 4వ ర్యాంకు రూ.10 వేలు, 5వ ర్యాంకు రూ.5 వేలు నగదు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈయన గత ఏడాది కూడా నగదు ప్రోత్సాహం వివిధ శాఖల అధికారుల చేతులమీదుగా అందించడం జరిగింది.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**హొళగుంద, మార్చి 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీరామ్‌నగర్ కా ంపులో శ్రీరామ దేవాయంలో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిని పచ్చని పందిరి వేసి విద్యుత్ దీపాలతో విశేషంగా శోభాయమానంగా అలంకరించారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని మేళతాళాలతో, డప్పు వాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్నో రకాల బంధాలు కలిగి ఉటారని, తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు, భార్య అనేక రకరకాల బంధాలతో తాను ఆచరించాల్సిన నియమ, నిబంధనలతో ఎలా జీవించాలనే మార్గాన్ని చూపి లోకానికి ఆదర్శప్రాయులయ్యారన్నారు. సీతారాముల అన్ని రామాయణం మనకు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్లమడికి, హొన్నూరుక్యాంపు, గజ్జహళ్లి, హెబ్బటం, వందవాగిలి, లింగంపల్లి తదితర గ్రామాలోల కూడా శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్‌నగర్ క్యాంపులోని శ్రీరాముని ఆలయంలో వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# వైభవంగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి, శ్రీసీతారాముల కళ్యాణోత్సవం



**పగిడ్యాల, మార్చి 27, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్వస్తిశ్రీ పరాభవ నామసంవత్సర ఉత్తరాయణం, వసంత రుతువు చైత్ర మాసశుద్ధనవమీ శుక్రవారం మధ్యాహ్నం 12గంటల నుండి 1గంట వరకు అభిజిత్ శుభపుష్కరాంశము నందు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి, శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంతవైభవంగా జరిగింది. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వాముల వారల, శ్రీసీతారాముల తలంబ్రాల కార్యక్రమంలో బన్నూరు రాజశేఖరెడ్డి, భాగ్య లక్ష్మి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కె.ముచ్చుమర్రి, కె.ఎల్లాలలో సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో బైరెడ్డి విష్ణువర్ధనరెడ్డి దంపతులు పాల్గొన్నారు. వనములపాడు, నెహ్రూనగర్, ఆంజనేయనగర్, లక్ష్మాపురం, గణపురం గ్రామాల్లోని శ్రీరాముని ఆలయాలల్లో సీతారాముల కళ్యాణం కనుల పండుగగా జరిగింది. సీతారాముల కళ్యాణం తిలకించేందుకు ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. పగిడ్యాలలలో కళ్యాణమహోతసవం అనంతరం కీ.శే.పులా ్యల రామచంద్రారెడ్డి, కీ.శే. పుల్యాల చరణ్‌రెడ్డి జ్ఞాపకార్థం డాక్టర్ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, జెడ్పీటిసి పుల్యాల దివ్య కూతురు పుల్యాల లికితారెడ్డి పుల్యాల అక్షయ, పుల్యాల అపూర్వ, పల్లె రామేశ్వరరెడ్డి కుమారులు పల్లె మహేంద్రరెడ్డి, పల్లె వివేకానంద రెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యక్షురాలు అరుణమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు బొగ్గుల దామోదరెడ్డి,మాజీ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, గ్రామరైతు కమిటీ సభ్యులు రాయపు వెంకటరామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి, పుల్యాల శివరామిరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, గౌరు అంబిరెడ్డి, గంగిరెడ్డిగారి లక్ష్మిరెడ్డి, రాయపు గోవిందరెడ్డి, ఆథ్యాత్మిక వేత్త బొగ్గుల శివారెడ్డి, రమణయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. ముచ్చుమర్రి ఎస్ నరేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొలగవల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**ఆలూరు,మార్చి 27,ప్రభాతవార్త:** మండల పరిదిలోని మొలగవల్లి గ్రామంలో శ్రీగిడ్డాంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం అర్చకులు అనంతయ్యస్వామిఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం ఎంపిటిసి సునంద పటేల్ యాదవ్, రూకుల శివయాదవ్ దంపతులు శ్రీసీతారాముల వారి కళ్యాణం వైభవంగా జరిపించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**జూపాడుబంగ్లా,మార్చి 27,ప్రబాతవార్త:** మండల పరిదిలోని భాస్కరాపురం గ్రామానికి చెందిన ఎల్ల కృష్ణనాయుడు అనే యువకుడు శుక్రవారం హటాత్తుగా గుండెపోటుకు గురికావడంతో ఆసుపత్రికి తరలించే లోగా మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులు ఎవరు లేక పోవడంతో అమ్మమ్మ వద్దనే తన చెల్లెలుతో ఉంటున్నాడు. మృతుని అమ్మమ్మకు సర్పంచ్ యూత్ రూ.6 వేలు, బోయ జయరాముడు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ గోవిందు మృతుని అమ్మమ్మను ఓదార్చి ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం పరంగా వచ్చే సహాయం ఏదైన ఉంటే అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, పుల్లయ్య, సోమన్న, శివుడు, రంగస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**తుగ్గలి,మార్చి 27,ప్రబాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్దలతో జరిగాయి.శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవాన్ని పురస్కారించుకొని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు ప్రతాపరెడ్డి స్వగృహం నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అక్కడి నుండి రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిల కుటుంబ సభ్యులు మేళాతాళాలతో పెద్దఎత్తున భాణాసంచా కాలుస్తూ కలశాన్ని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్ళారు.ఆలయంలో కలశాన్ని ప్రతిష్టించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొదని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ సీతారాములవారి కళ్యాణ మహోత్సవం



**నందికొట్కూరు,మార్చి 27,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీరాములవారి ఆలయంలో శ్రీరామనవమి పురస్కారించుకొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. ఉదయం నుండి స్వామివారికి విశేష పూజలు చేశారు. ఉదయం 11 గంటలకు అంగరంగ వైభవంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీసీతాములవారి ఉత్సవ మూర్తులు ఆశీనులు కాగా అశేష భక్తజనుల మధ్య వేదపండితుల మంత్రోచ్చరణలు భాజాభజంత్రీలు మోగుతుండగా శ్రీరాముల వారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు శ్రీరాములవారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 98 జీవో భాధితులకు విభిన్న ప్రతిభావంతుల మద్దతు



**నందికొట్కూరు,మార్చి 27,ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా తమకు న్యాయం చేయాలని కోరుతు 98 జీవో బాధితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సన్ మార్గ్ సేవా సంస్థ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు ఇ.నాగన్న, ఉపాధ్యాక్షుడు షేక్షావలి, కార్యదర్శి శేషమ్మ, సహాయ కార్యదర్శి సరస్వతమ్మ సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం కోల్పోయిన నీటి ముంపు బాధితులకు కూటమి ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని, ఎంతో కాలంగా వారు చేస్తున్న ఆంధోళలను ప్రభుత్వం స్పంధించి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు భాధితులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని వారు కోరారు. 98 జీవో భాధితులు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి రోజు ఆలూరులో అపశృతి



**ఆలూరు, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా ఆలూరు పట్టణంలోని మారుతినగర్‌లో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవంవేళ అపశృతిచోటుచేసుకుంది. శుక్రవారం కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దీపారాదన చేస్తుండగా భారతీ అను మహిళ చీర దీపాలకు తగిలి ఒక్కసారిగా మంటలు లేచాయి. దీంతో మహిళ, అక్కడి భక్తులు కేకలు వేయగా వెంటనే అప్రమత్తమైన స్దానికులు మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో తీవ్రగాయాలకు గురి అయిన భారతిని వెంటనే ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సలు నిర్వహించి ప్రస్తుతం ప్రాణాపాయం తప్పినట్లు తెలిపారు. హాఠాత్తుగా జరిగిన ఈ ఘటనలతో ఆప్రాంతం అంత కొంత భయానక వాతావరణం నెలకొంది.

## గ్రామ గ్రామాన ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**బనగానపల్లె, మార్చి 27 ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంతో పాటు మండలంలో ఉన్న గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినాన్నిపురస్కరించుకుని శుక్రవారం పండుగ వేడుకలను ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. జగదభిరాముడు శ్రీరాముని జన్మదిన వేడుకలు వాడవాడలా ఉత్సాహంగా నిర్వహించడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీరామనవమి సందర్భంగా రామాలయాల్లో కోదండరాముని సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా పలు ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా, కనులపండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణం లోని ఆంజనేయస్వామి దేవస్థానం, బోయపేట శ్రీరామస్వామి దేవస్థానం, బుడగజంగాల కాలనీ రామాలయం, నాయి బ్రాహ్మణపేట రామాలయం మండలంలోని నందవరం, యాగంటిపల్లె, పసుపల, జోలాపురం, పాతపాడు, యనకండ్ల, పలుకూరు, రామతీర్థం, నందివర్గం, గోవిందిన్నె, తమ్మడపల్లె, టంగుటూరు, సాదుకొట్టం తదితర గ్రామాల్లోని సీతారామాలయాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయాల్లో శ్రీ సీతారామస్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం లోకక్షేమం కోసం సంకల్పం చేసి మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణపూజ, యజ్ఞోపవీత పూజ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠనం, మాంగల్య పూజ, సీతాదేవికి మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో చెక్కభజనలు, కోలాటాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి.

## ఘనంగా రాములోరి కళ్యాణం



**గడివేముల, మార్చి 27, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారంనాడు సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ సీతారామ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా వేద పండితులు కొండూరి ఆదినారాయణశర్మ శిష్యులు మల్లికార్జునశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గడిగరేవుల, తిరుపాడు, పెసరవాయి, గని, కె.బొల్లవరం గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. చిందుకూరు గ్రామంలో దుర్గా భోగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. గని గ్రామంలో సాయంత్రం పల్లకిసేవ కార్యక్రమం చేపట్టారు. గడివేములలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వేద బ్రాహ్మణుడి మంత్రోచ్ఛరణలతో కళ్యాణం జరిగింది. కళ్యాణం వేడుకల్లో మొట్టమొదటగా గణపతి పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవితం, సీతారామచంద్రస్వామి వారికి కంకణధారణ, పూలమాల ఉత్సవం, పుష్పమాల పుష్పోత్సవం, వేదమంత్రాల మధ్య ఆధ్యాత్మిక కళ్యాణోత్సవ కార్యక్రమం అత్యంత శోభాయమానంగా జరిగింది. సీతారామచంద్రస్వామి వారికి తలంబ్రాలు సమర్పణ కార్యక్రమం చేపట్టారు. శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామివారికి నివేదించిన తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం వద్ద భక్తులకు పానకం పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈపూరి రాఘవేంద్ర, రాచమడుగు సతీష్‌కుమార్, నరహరి మల్లికార్జున, ఈపూరి లక్ష్మినారాయణ, బొంతల సుధాకర్, భజన బృందం, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కనుల పండుగలా శ్రీ సీతారామ కళ్యాణం..



**ఆదోనిటౌన్, మార్చి 27, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు న్యూ అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ దేవస్థాన ఆవరణలో మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ దంపతుల ఆధ్వర్యంలో కనుల పండుగలా శుక్రవారం సీతారామ కళ్యాణం నిర్వహించారు. బీజేపీ నాయకులు వెల్లాల మధుసూదనశర్మ మాట్లాడుతూ న్యూ అమరావతి నగర్ కాలనీలో దాదాపు 500 కుటుంబాలు నివాసముంటునాన్యని, ఒక్క దేవస్థాం కూడా లేకపోవడంతో పండుగలు, శుభకార్యాలు జరిగితే గుడికి వెళ్లాలంటే దాదాపు కి.మీ. పైన వెళ్లాల్సి వచ్చేదని, ఇటువంటి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు పిలిపించుకుని న్యూ అమరావతి నగర్ కాలనీలో దేవస్థానం నిర్మాణానికి అనుకూలమైన స్థలం ఉంటే పరిశీలించి కేటాయించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారన్నారు. వెంటనే స్పందించిన అప్పటి మున్సిపల్ కమిషనర్ కృష్ణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మద్దయ్య అమరావతి నగర్ కాలనీలో పర్యటించి ఆలయానికి స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. నేడు ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఆలయ నిఠార్మణానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిందని మాజీ కౌన్సిలర్ లలితమ్మ తెలిపారు. యశోదమ్మ, రామాంజనయలు, పరశురాముడు, శైలజమ్మ దంపతులు పంచలోహ విగ్రహాలు తయారు చేయించారని తెలిపారు. వారి కుటుంబానికి శ్రీరాముడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## మిర్చీ..శ్రీరాముడి భక్తికి ఆర్చీ..



: మిరపకాయలతో శ్రీరాముడి నామస్మరణం..

**అర్లబండ(కోసిగి), మార్చి 27, ప్రభాతవార్త :** శ్రీరాముడికి ఓ భక్తుడు తన భక్తిని మిర్చీ ద్వారా చాటుకున్నాడు.. మిర్చీ పంటతో శ్రీరాముడికి ఆర్చీ మాదిరి శ్రీరామ నామాన్ని మిరపకాయలతో వేసి రాముడిపై తనకున్న భక్తిని చాటుకున్నాడు..మండల పరిధిలోని అర్లబండ గ్రామానికి చెందిన రైతు వెంకట రెడ్డి తనకున్న రెండు ఎకరాల్లో మిర్చీ పంటను వేసాడు..కాగా ప్రస్తుతం ధరలు తగ్గుముఖం పట్టడంతో తాను కష్టపడిన దానికి ప్రతిఫలం ఇచ్చేలా ఇలా మిరపకాయలతో శ్రీరామ నామాన్ని వేసి తనకు మిర్చి వల్ల నష్టాలు రాకుండా చూడాలని కోరుకున్నాడు.. శ్రీరామ నవమి సందర్భంగా తాను ఇలా వేసి రాముడిపై ఉన్న భక్తిని తెలియజేసానని రైతు వెంకటరెడ్డి తెలిపారు.. రామరాజ్యంలో ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని, కావున ఈ శ్రీరామనవమితోనైన రైతులకు మంచి జరగాలన్నది తన ఉద్దేశ్యమన్నారు.. శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి రాజ్యం రావాలని ఆశీద్దాం..

## గోనెగండ్లలో కమనీయంగా సీతారాముల కళ్యాణం



**గోనెగండ్ల, మార్చి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా సీతా రామ కళ్యాణంవేడుకలు పలుగ్రామాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఉదయం నుంచి శ్రీరామ,అంజనేయస్వామి దేవాలయముల నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని అంజనేయస్వామి దేవాలయం, శ్రీరామదేవాలయం నందు వీరశైవ మఠం ఫీఠాధిపతి శివయ్యస్వామి ఆద్వర్యంలో మధ్యహ్నం 11.55నిమిషాలకు అబిజిత్ లగ్నం నందు స్వామివారికి కళ్యాణం కమనీయంగా కన్నుల పండగగా సాగింది.శ్రీ చింతలాముని నల్లారెడ్డి దేవాలయంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మధ్యహ్నానం అభిజిత్ లగ్నం నందు పురోహితులు శాస్రోక్తంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాములకు కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణంకు వందలాది మంది భక్తులు హాజరయ్యారు.శ్రీరామ నామ స్మరణతో దేవాలయాలు మారుమోగాయి.స్వామి వారి కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.కులుమాల గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు స్వామి వారికి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.అలాగే సాయంత్రం గోనెగండ్ల గ్రామ పురవీదుల గుండా స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.అనంతరం అంజనేయస్వామి దేవాలయం నందు భజన కార క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. **హెచ్ కైరవాడిలో ః–** గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో మద్యహ్నం అభిజిత్ లగ్నం నందు సీతారామ కళ్యాణం జరిగింది.అనంతరం భక్తులకు అన్నవితరణ,సాయంత్రం సీతారాములు ఊరేగింపు,కూచిపూడి నృత్య ప్రదర ్శన,ప్రపచన కార్యక్రమం,రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు.

## పంచలోహ విగ్రహాల ప్రతిష్ట



**కర్నూలు అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో ఉల్చాల రోడ్డు వై జంక్షన్ దగ్గర ఉన్న శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగానిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని భక్తులు హాజరై కనుల విందుగా వీక్షించారు. అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 2.25 లక్షల వ్యయంతో శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతాదేవి, ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయ కమిటీ సభ్యులు కె. లక్ష్మన్న లక్ష 1.50 వేలు, మల్లెల పుల్లారెడ్డి 75 వేల రూపాయలతో దేవాలయ కమిటీ సభ్యులకు విగ్రహాలను సమర్పించారు. తిరుపాల్ రెడ్డి, మురారి ప్రసాద్, రామన్న, శివారెడ్డి, రఘురాం రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఈయనను గుర్తు పట్టారి అయనేనండి తాజా మాజీ యంయల్ఏ



**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్తప్రతినిధి :** నేటి సమాజములో శాసన సభ్యులంటే ఎంతో హంగు అర్బాటము ఉంటాయి కాని ఇక్కడున్న వ్యక్తి 5సంవత్సరాల పాటు శసన సభ్యునిగా పని చేయడమే కాకుండా ఒక మాజీ మంత్రి కుమారుడు కూడా కాని ఈయన తాజా మాజీ అయన కూడా ఎలాంటి అర్బటాలు, హంగులు లేకుండా నలుగురితో పాటు టీ కొట్టులో కూర్చుని టీ తాగము చూసి ప్రభాతవార్తప్రతిని కెమెరా కన్నెసింది. నేటి కాలంలో అది కూడా రాయలసీమలో ఒక మాజీ శసన సభ్యుడంటే ఎంతో హంగు అర్బాటాలు ఉంటాయి కాని ఈయన మాత్రము ఎలాంటి ది లేకుండా సామాన్యుడిలాగ అందరితో కలిసి టీ తాగుతున్నాడు అయన ఎవరో కాదు నంద్యాల తాజా మాజీ యంయల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డినే.2019 ఎన్నికల్లో నంద్యాల నుండి వైసిపి పార్టి తరుపున పోటి మొదటి సారి యంయల్ఏగా విజయం సాదించారు. 5 సంవత్సరాలు పాటు శాసన సభ్యుడిగా కొనసాగారు అయితే 2024 ఎన్నికలో స్వల్ప మెజార్టితో ఓటమి చెందారు. కాని తాను ఓటమి చెందామనే ఫీలింగు అయనలో ఏ మాత్రము కనిపించదు, అందుకే అందరికితో పాటు ఎలాంటి అర్బాము లేకుండా సెంటరులో టీ దుఖాణము కూర్చుని టీ తాగడము కాస్త అశ్చర్యానికి గురి చేసింది.

## దేవనకొండ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎన్‌కివ్‌ఏఎస్ టీం



**దేవనకొండ, మార్చి 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఎన్‌కివ్‌ఏఎస్ టీం తనిఖీ చేసింది. డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ రవి ఆసుపత్రిలోని ప్రసవాల గది, రక్త నమూనాల పరీక్ష చేయుటకు, జనరల్ ఓపీడీ, ఐపీడీ మరియు వ్యాక్సిన్ నిల్వ చేసే గదిని పరిశీలించారు. ఆల్ ప్రోగ్రామ్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరి వెంట వైద్యాధికారులు విజయ్‌భాస్కర్, కళ్యాణ్, సీహెచ్ఓ భాగ్యలక్ష్మి, కె.జయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## హాలహర్విలో చలివేంద్రం ప్రారంభం



**హాలహర్వి, మార్చి 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ మల్లికార్జున, ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అన్నదానం

– అన్నదానం పంచభక్ష పరమాన్నం – వీహెచ్‌పీ అధ్యక్షుడు బసవన్నగౌడ్



**ఆదోనిలీగల్, మార్చి 27, ప్రభాతవార్త;** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదోని మాజీ ఎమ్మెల్యే అవ్వ బ్యాంకు చైర్మన్ రాచోటి రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తనయుడు శ్రీ రాచోటి సుబ్బయ్య పర్యవేక్షణలో శ్రీరామనవమి పండగను పురస్కరించుకుని భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ నాయకులు విట్టా రమేష్, వీహెచ్‌పీ సెక్రటరీ పంపాపతి, ఉపాధ్యక్షులు మరియనా చెన్నబసప్ప, కార్యకర్తలు లాలారాంచౌదరి, మాజీ మార్కెట్‌యార్డు ఆలూరు జయరాం, వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు. అన్నదానం కంటే మించిన దానం వేరొకటి లేదని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన లభించింది.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**జూపాడుబంగ్లా, మార్చి 27, ప్రభాతవార్త :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉత్తరయణం క్షేత్రమాస శుక్లపక్షం నవమి శుక్రవారం నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమందు మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీ సీతా రామచంద్ర స్వాముల వారి కళల్యాణ మహోత్సవం కన్నుల పండుగా జరిగింది. మండలంలోని తూడిచెర్ల, కనకయ్య కొట్టాల, తంగడంచ, మండ్లెం, భాస్కరపురం, తాటిపాడు, పారుమంచాల, జూపాడుబంగ్లా, చాబోలు తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో శ్రీసీతారాముల విగ్రహాలను కూర్చుండబెట్టి వేదమంత్రల మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. అగమ శాస్త్రం ప్రకారం అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల శిరస్సులపై అర్చకులు జీలకర్ర ,బెల్లం ఉంచారు. అ తర్వాత తాళిబొట్టుతో కూడిన మంగళసూత్రాన్ని రాముని తరుపున అర్చకులు సీతమ్మకు అలంకరించారు. మంళసూ త్రధారణ తర్వాత సీతమ్మ రామయ్యల తలంబ్రాల వేడుక జరిగింది. సీతరాముల కళ్యాణ్య మహోత్సవాన్ని వీక్షించిన వేలాది మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. సీతారాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి తరించారు. స్వామివార్ల తలంబ్రాల అనంతరం భక్తులు తమకు తోచిన విధంగా కానుకలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు పానుకపందేరాలను పంపిణీ చేశారు. తూడిచెర్ల, కనకయ్య కొట్టాల్లో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, డైరెక్టర్ సరేంద్రనాదజరెడ్డిచ రాష్ట్ర యాదవ్ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, పారిశ్రామికవేత్త పద్మనాభయ్య, వెంకట రమణయ్య శెట్టి, సర్పంచ్ బాలమద్దిలేటి, ఎంపిటిసి సభ్యులు దొడ్డా నాగమణి, దొడ్డాసుదాకర్, గోపాల్‌రెడ్డి, రాముడు, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## కప్పట్రాళ్లను మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్దాం..!

– పుస్తక పఠనంతోనే అభివృద్ధి – శ్రీరామ నవమి వేడుకల్లో ఈగల్ ఐజీ రవికృష్ణ



**దేవనకొండ, మార్చి 27, ప్రభాతవార్త;** మండలంలోని కప్పట్రాళ్ల గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్దామని, పుస్తకాలను చదివినప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని, అభివృద్ధి చెందుతారని రాష్ట్ర ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కప్పట్రాళ్ల గ్రామంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రామస్తుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం వెనుకబాటుతనంతో ఉన్న కప్పట్రాళ్ల అభివృద్ధి పథంలో ఉందని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న స్వచ్ఛంద సంస్థ ద్వారా రైతులు పండ్ల తోటలను మరింత విస్తరించుకుని ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మద్యం, జూదం, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎంత దూరంగా ఉంటే అంత అభివృద్ధి చెందుతారన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానం లభిస్తుందన్నారు. కావునా గ్రామంలోని ప్రతిఒక్కరూ చదువుకునేందుకు ముందుకు వెళ్లాలన్నారు. గ్రామస్తుల ఆనందం చూడడానికి ప్రతి ఏడాది గ్రామానికి వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, గ్రామస్తులు మల్లికార్జున, సురేంద్రనాయుడు, గ్రామ మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రామాయణము చదువాలనే అసక్తి అందరిలో కలుగాలి



**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్తప్రతినిధి :** రామాయణము అంటే ఎంతో భక్తితో పాటు నిజాయితీ పితృభక్తి శుత్రుసంహాణము అలాంటి రామాయణము చదివితే అర్థము అవుతుందని అందుకే రామాయణము పూర్తిగా చదువాలని నంద్యాల జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మధు అన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని కశెట్టి చంద్రశేఖరు అహ్వానము మేరకు చిన్మయ స్కూల్లో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు అనంతరము కశెట్టి చార్టబుల్ ట్రస్టు అద్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానము చేశారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నంద్యాల, మార్చి 27,ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో శ్రీరమనవిమి వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అన్ని రామాలాల్లో అయోధ్యలోని కళ్యాణముతో పాటు నంద్యాల జిల్లాలో ఉన్న అన్ని దేవాలయాల్లో శ్రీరాముని కళ్యాణము బ్రాహ్మణులు నిర్వహించారు. గుల్లదుర్తి కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తిలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్దలతో చేపట్టారు. ముఖ్యంగా అయోధ్యని రామమందిరములో ఏ సమాయాఇకి కల్యాణము చేస్తారో అ సమయానికే ఇక్కడ కళ్యాణము జరిపారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**ఆదోనిలీగల్, మార్చి 27, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా గుడిలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వైఎంకే నగర్, టీజీఎల్ కాలనీల్లో సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి భక్తుల మధ్య కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు ఆలయాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రెసిడెంట్ డీవీవీ ప్రసాద్, సెక్రటరీ టీజీ రాంప్రసాద్, వీరస్వామి, బాబా గుడి సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి నాయుకుడు కుటుంబానికి అండగా ఉంటాం..!



**నంద్యాల, మార్చి 27,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మండలంలోని పుసులూరు గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు పుల్లయ్య అకాలం మరణం తోవారి కుటుంబానికి అండగా ఉంటామని నంద్యాల మాజీ యంయల్ఏ శిల్పారవి చంద్రకిశోరురెడ్డి అన్నారు.ఇటీవల పుసులూరు గ్రామానికి చెందిని పుల్లయ్య అనారోగ్యము మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న శిల్పారవి శుక్రవారము పుసులూరు గ్రామానికి చేరుకుని అయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ అ కుటుంబానాకి అన్ని వేళల తాను అండగా నిలుస్తానని చెప్పారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**హాలహర్వి, మార్చి 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వితో పాటు మండలంలోని బాపురం, గూళ్యం తదితర గ్రామాల్లో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. సీతారాములకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం సీతారాముల విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నందికోలు, కోలాట తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉమ్మాయిపల్లెలో కేసు నమోదు

**కొలిమిగుండ్ల, మార్చి 27, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఉమ్మాయిపల్లెలో శుక్రవారం చిన్నబాలు నాయక్ భార్య బుకే అదిలక్ష్మీ ఇంటి వద్ద ఫెన్ ్సింగ్ కోసం వేసిన సిమెంట్ స్థంభం పగలగొట్టి తనను నానాదుర్భాలాడి మళ్లి అదేస్థలంలో స్థంభం పాతితే నన్ను నీ అంతుచుస్తానని బెదిరించాడని అదే గ్రామానికి చెందిన నానిక నాయక్ కుమారుడు వీరాంజి నాయక్ అనే వ్యక్తిపై బుకే అదిలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

04 page 28_04 page 28.qxd 27-03-2026 PM 10:39 Page 1



# శ్రీరామనామ స్మరణతో మార్మోగిన.. ఎమ్మిగనూరు

**– భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు**
**– పూజల్లో పాల్గొన్న రాజకీయనాయకులు**

**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణమంతా భక్తి పరవశ్యంతో శ్రీరామనామ స్మరణతో మార్మోగింది. పట్టణంలోని అన్ని ప్రధాన దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడగా, వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీరాముని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా భక్తులు, రాజకీయ నాయకులు పట్టణంలోని వలు ప్రాంతాల్లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. టిబిపి కాలనీ, ఆదోని రోడ్‌లోని శ్రీ సాయి బాబు పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం, మిలిటరీ కాలనీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం, ఎంఎస్ నగర్ సీతారామాంజనేయ స్వామి ఆలయం, రామస్వామి ఆలయం, షరఫ్ బజార్ మరియు బనవాసి



గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ప్రతి దేవాలయం భక్తులతో కిటకిటలాడగా, రామనామ స్మరణతో పట్టణం మొత్తం మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్య సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలో సౌహార్దం, ధార్మికత పెరగాలని కోరారు. పట్టణమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. మహిళలు, యువత, వృద్ధులు అనే తేడా లేకుండా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజల్లో భాగమయ్యారు. అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి, వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మురహరి రెడ్డి మరియు మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు.



# వైభవంగా సీతారామ.. కళ్యాణోత్సవం

**కర్నూలు విద్య, మార్చి 27 ప్రభాతవార్త:** స్థానిక రాఘవేంద్ర నగర్‌లోని శ్రీ పట్టాభిరామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారామ కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతో కొనసాగాయి. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం సంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించి వందలాది మంది భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణాన్ని పూలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. సాయంత్రం నిర్వహించిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు భజనలతో



ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత సంబరంగా చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు జానకి ఓంకారప్ప వారి ధర్మపత్ని జానకి పుష్పావతి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీరాముని ఆశీస్సులతో అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జానకి నందప్ప, జానకి శంకర్, జానకి నవీన్, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



# కోర్టు భవన నిర్మాణానికి రూ.2.15 కోట్లు మంజూరు

**: ఎమ్మెల్సీ బీటీ నాయుడు ని సన్మానించిన బార్**



**అసోసియేషన్ నూతన అధ్యక్షుడు.**


**ఆదోని మార్చి 27 ప్రభాతవార్త :** ఆదోనిలో పెండింగ్లో ఉన్న కోర్టు బిల్డింగ్ నిర్మాణ సంబంధించిన నిధులను రూ. 2.15 కోట్లను ఎమ్మెల్సీ బీటీ నాయుడు మంజూరు చేయించడం జరిగిందని ఆదోని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హాజీరాజా అహ్మద్, కార్యదర్శి రామాంజనేయులు, ట్రెజరర్ సుమంగళ, లేడీ రేప్రెంజేటివ్ అర్చన, న్యాయవాదులు జీవన్ సింగ్, వీరేష్, తబ్రెజ్అహ్మద్లు శుక్రవారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు ని తన స్వగృహంలో కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఆదోని బార్ అసోసియేషన్ కు సంబంధించిన, న్యాయవాదులు సమస్యలపై నా వంతు సహాయ సహకారాలు సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు ఎల్లప్పుడూ న్యాయవాదులకు అందరికి ఒక న్యాయవాదిగా అండగా ఉంటానని అన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం.



**అవుకు మార్చి 27 తర్వాత వార్త:** అవుకు మండలంలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా సీతారాముల కళ్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అవుకు మండల పరిధిలోని గుండ్ల సింగవరం గ్రామంలోని ఆలయంలో బనగానపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకుడు కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని సులోచన దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వేడుకగాని నిర్వహించారు. ముందుగా స్వామి వారి పట్టు వస్త్రాలను అందజేసి కళ్యాణ వేడుకను ఆలయ అర్చకులు నిర్వహించారు. వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, గుండ్ల సింగవరం గ్రామ సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి ఆలయానికి రూ.50 వేల విరాళం



**బనగానపల్లె, మార్చి 27 ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానానికి రూ.50,000 విరాళాన్ని భక్తులు అందజేశారు. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ నర్ల వెంకట విష్ణువర్ధన్ రెడ్డి, ఆయన సతీమణి రేగటి సుధేష్ణ దేవి మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం ఈ విరాళాన్ని సమర్పించారు. ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఈ నగదును ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొనిహోమం

**: డాక్టర్ శ్రీధర్ దంపతులు**



**డోన్ మార్చి 27 ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం డోన్ పట్టణంలో ఉన్నటువంటి శ్రీ రాముల దేవాలయం నందు పారిశ్రామికవేత్త క్రీస్తు శేషులు ఈర్లదిన్నె వెంకటేశ్వర్లు తనియులు డాక్టర్ ఈర్ల దీన్నె డాక్టర్ శ్రీధర్ డాక్టర్ బిపిక తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి హోమం కార్యక్రమంలో పాల్గొని శ్రీరామునికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి హోమో కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీరాముని ఆశీస్సులు దర్శించుకున్న వారందరికీ కలగాలని కోరుతూ హోమం జరిపించినట్లు డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగలు పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు అదేవిధంగా శ్రీరామ ని దర్శించుకోవడం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహ బృందం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా పూజలు నిర్వహించినట్లు వారి పేర్కొన్నారు

# న్యాయ శాఖ మంత్రి కృషితో ఉమ్మడి నంద్యాల,కర్నూలులో 21 కోర్టులు

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగాం వివిద జిల్లాలో కొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటుకు మంత్రి వర్గ సమావేశము అమోద ముద్ర పడిన నేపధ్యములో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏకంగా 21 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు కానున్నాయని న్యాయ శాఖ మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఉమ్మడి జిల్లాలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడిగా ప్రస్తుతము న్యాయ శాఖ మంత్రిగా యన్‌యండి ఫరూక్ కొనసాగుతున్నారు. దీనితో అయన ఉమ్మడ ఇకర్నూలు జిల్లాలో కోర్టుల ఏర్పాటు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపధ్యములో ఎన్నడూ లేని విదముగా బారీ సంఖ్యలో కొత్తకోర్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లబించడముతో న్యాయవాద వర్గాల్లో హర్షతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి

**పెండింగు కేసుల పరిష్కారము కోసం :**

రాష్ట్ర వ్యాప్తంగా అయా జిల్లాలో పెండింగు కేసులు సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపధ్యములో వాటిని దృష్టిలో పెట్టుకుని వాటి పరిష్కారము కోసం సత్వర న్యాయం కోసం కొత్త కోర్టులు మరియు అదనపు కోర్టులను ఏర్పాటు చేసేందుకు న్యాయశాక ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందులో బాగంగా పెండింగు కేసుల సంఖ్య అదారముగా 2026=2027 అర్ధిక సంవత్సరములో హైకోర్టు రిజిష్టారు (పరిపాలనవిబాగం) ప్రతిపాదించిన 96 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు మంత్రి వర్గ సమావేశము అమోద ముద్ర వేసింది. కొత్త మరియు అదనపు కోర్టుల్లో విధి నిర్వహణ కోసం 1730పోస్టులు సృష్టించుటకు కూడా అమోద ముద్ర వేయడము జరిగింది.

**ఉమ్మడి జిల్లాలో 21 కోర్టుల ఏర్పాటు :**

ఉమ్మడి కర్నూలు. జిల్లాలోని వివిద నియోజక వర్గాల




పరిదిలో 21 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఇందులో రెండు సీనియర్ సెషన్స్ జర్ది కోర్టులు 17 జూనియర్ సివిల్ జర్ది కోర్టులు ఏర్పాటు చేస్తున్నారని మంత్రి కార్యాలయం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన 12 జిల్లా సెషన్స్ జర్ది కోర్టులల్లో బాగంగా ఉమ్మడి జిల్లాలో సెషన్స్ జర్ది కోర్టు ,నంద్యాలలో 9వ అదనపు జిల్లా సెషన్స్ జర్ది కోర్టు ఏర్పాటు చేయడము జరుగుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన 25 సీనియర్ సివిల్ జర్ది కోర్టులల్లో బాగంగా ఉమ్మడి జిల్లా పరిదిలో అదోనిలో ఒకటవ అదనపు సీనయర్ సివిల్ జర్ది కోర్టు ఎమ్మగనూరులో సీనియర్ సివిల్‌జర్ది కోర్టు ఏర్పాటు చేయనున్నారు. జూనియర్ సివిల్ జర్ది కం ఫస్టుక్లాసు మెజిస్ట్రేట్ కోర్టుల ఏర్పాటులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన 59కోర్టులో ఉమ్మడి కర్నూలు జిల్లాకు 17 కోర్టు మంజూరు కావడము ప్రాదాన్యత సంతరించుకుంది. ఇందులో అదోని మూడవ అదనపు సివిల్ జర్ది కంఫస్టుక్లాస్, మెజిస్ట్రేట్ కోర్టు అళ్లగడ్డలో ఒకటవ ,అలూరులో ఒకటవ ,అత్మకూరులో ఒకటవ, బనగానపల్లెలో ఒకటవ,.డోన్‌లో రెండవ కర్నూలుల్లో 5,6, 7, 8వ అదనపు కోర్టులు నందికోట్కూరులో ఒకటవ ,నంద్యాలలో 2,3,4 అదనపు సివిల్‌జర్ది కోర్టులు, పత్తికొండలో ఒకటవ, ఎమ్మిగనూరులో ఒకటవ, అదనను సివిల్‌జర్ది కోర్టులు ఏర్పాటు కానున్నాయి. కాగా శ్రీశైలంలో కొత్తగా జూనియర్ సివిల్ జర్ది కోర్టు ఏర్పాటు చేస్తున్నారు.

**పెండింగులో కేసుల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు : మంత్రి యన్‌యండిఫరూక్**

బారత సర్వోన్నత న్యాయ స్థానము సుప్రింకోర్టు నిర్దేశించిన ప్రకారము ఏ కేసు కూడా ఐదు సంవత్సరాల కు మించి పెండింగులో ఉండరాదని రాష్ట్రంలో పెండింగు కేసుల సంఖ్య 1=1=2019 నాటికి 538020 ఉండగా ఈ సంఖ్య 1=1=2025 నాటికి 893993కు చేరింది. కానీ కోర్టుల సంఖ్యమాత్రము ఈ కాలంలో 636 నుండి 660 కా మాత్రమే పెరిగింది. దీనితో పెండింగుకేసుల సంఖ్య పెరుగుతూ వస్తుందని అర్ధిక శాఖ 2026=2027కు గాను 100 కోర్టులుఏర్పాటు చేయుటకు సమ్మతి తెలిపినందని రాష్ట్రన్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ ప్రబాతవార్తప్రతినిదికి చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతము ఉన్న జ్యూడిషియల్ జిల్లాలతో పాటు రాబోయే కొత్త జ్యూడిషియల్ జిల్లాలలో172 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు హైకోర్టు రిజిష్టారు (పరిపాలన) ప్రతిపాదన పంపించారు. ఇందులో 96 కోర్టుల ఏర్పాటుకు మంత్రి వర్గం అమోదము తెలిపింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు 21 కొత్త కోర్టులు మంజూరు కావడముతో పెండింగుకేసుల పరిష్కారంతో పాటు సత్వర న్యాయ సేవలు సులభతరముగా అందనున్నాయన్నారు. రాష్ట్రంలో 96 కోర్టులు 1730 పోస్టులు మంజూరు చేయడము పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటి సియం పవన్‌కళ్యాణ మంత్రి వర్గ సహచరులకు హైకోర్టుకుమంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూ ఢిల్లీలో శ్రీసీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బైరెడ్డి

**నందికొట్కూరు, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి పురస్కారించుకొని న్యూడిల్లీలో శ్రీసీతామ చంద్రమూర్తికి శుక్రవారం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పార్లమెంట్ భవనం సమీప మందిర్ మార్గ్ గోల్ మార్కెట్, పోలీసు కాలనీలో చైత్ర మాస శుక్ల పక్షం నవమి తిథినాడు పునర్వసు నక్షత్రంలో అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం డిల్లీలోని తెలుగు సమితి ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా ఒంటిమిట్ట



శ్రీకోదండరాములవారి చరిత్ర నమ్మిన బంటూ ఆంజనేయస్వామి లేకుండాఉన్న సీతాదేవి, శ్రీరామచంద్రమూర్తి విడిపోకముందు నిర్మాణం జరిగి ఏక శిలపై శ్రీరామ లక్ష్మణ. సీతాదేవిలు దర్శనం ఇచ్చే పవిత్ర పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట రామాలయం అన్నారు. శ్రీరాములవారి అత్యంత నమ్మిన భక్తురాలు శబరి అని ఆ మహా భక్తురాలి పేరు నా కుమార్తెకు పెట్టానని, ఆమెనే బైరెడ్డి శబరి ప్రస్తుత నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుఅని బైరెడ్డి తెలిపారు. బైరెడ్డి శబరి ప్రతి ఏటా 44 కి.మీ. నల్లమల అభయారణ్యంలో కాలిన డకన శ్రీశైలం వెళ్లి స్వామివారని దర్శనం చేసుకుంటుందన్నారు. మార్గమధ్యలో ఆడివిబిడ్డల (చెంచులు) సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా పరిష్కారం కోసం ఎంపి హోదాలో డాక్టర్. బైరెడ్డి శబరి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ రిటైర్డ్ ఎస్.ఐ. శ్రీనివాస్, ఢిల్లీ తెలుగు పూజ సమితి ఆంధ్ర వనిత మండలి ఢిల్లీ జనరల్ సెక్రటరీ అనసూయ, మినిస్టర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ తోట హనుమంతరావు, డిఓపిటి డైరెక్టర్ ప్రసాద్‌రావు, మినిస్టర్ ఆఫ్ స్టీల్ ఏఎస్ఓ రామప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ అవమానించడంతో జంబులమ్మ ఆలయ పూజారి ఆత్మహత్యయత్నం

**: కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పూజారి బాలశివుడు**

**పగిడ్యాల, మార్చి 27, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటకు చెందిన జంబులమ్మ ఆలయ పూజారి కుమ్మరి బాల శివుడును ముచ్చుమర్రి ఎస్ఐ దుర్భాషలాడటంతో అవమానంగా భావించి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు పలువురు తెలిపిన వివరాలు గ్రామదేవతైన జంబులమ్మ, అదేవిధంగా లింగమయ్య, కాటమయ్య ఆలయాలు శ్రీశైలం ప్రాజెక్టు వల్ల నీటిముంపునకు గ్రామాలు గురికావడంతో 1981లో గ్రామాల పున: నిర్మాణంలో బాగంగా ఆలయాలను కేసి కెనల్ పక్కన నిర్మించుకోవడం జరిగింది. జంబులమ్మ ఆలయ అభివృద్ధి కొసం కుమ్మరి బాలస్వామి ఆయన కుమారుడు పూజారి బాల శివుడు ఆలయం అభివృది ధ కోసం ప్రజల సహకారంతో అభివృద్ధి చేశారనీ పలువురు తెలిపారు. తరాలుగా వారి వంశీయులు పూజారి బాధ్యతలు నిర్వహిస్తువస్తున్నారు. భక్తి శ్రద్దలతో ప్రజలు ఆలయాలకు వెళ్లి మొక్కుబడుతులు చెల్లించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అయితే. లింగమయ్య ఆలయం ప్రహారి గోడ నిర్మాణానికి తూర్పుప్రాతకోటకు



చెందిన చిలకల శంకరెడ్డి బృందం శ్రీకారం చుట్టారు. దీంతో పడమర ప్రాతకోటకు చెందిన కొంతమంది ప్రహారి గోడ నిర్మాణం చేపడితే జంబలమ్మ ఆలయంకు సమీప గ్రామాల నుండి జనం తమ మొక్కుబడులు చెల్లించేందుకు వచ్చేవారికి ఇబ్బంది అవుతుందనీ భావించారు. ప్రహారి గోడ నిర్మాణం చేపడుతున్నట్లు పూజారి చెప్పాడనీ చిలకల శంకరెడ్డి ఏమిరా ఎందుకు చెప్పావురా అనీ తీవ్రస్థాయిలో మందలించాడనీ పూజారి తెలిపారు. పడమర ప్రాతకోట తలారి రాముడుతోపాటు పలువురు వెళ్లి ప్రహారిగోడ నిర్మాణం అడ్డుకున్నారు. గ్రామంలో దండోరా వేయించమనీ తలారి రాముడు మరికొందరు పూజారికి చెప్పడంతో 25వతేదీ దండోరా వేయించారు. 26వతేదీ సాయంత్రం ఆలయం సమీపంలోకి పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోటగ్రామాలకు చెందిన దాదాపు 2వందల మంది వివాదస్పదంగా మారిని ప్రహారి గోడవద్ద గుమిగూడారు. సమాచారం తెలియడంతో ముచ్చుమర్రి ఎస్ఐ నరే ంద్ర హుటాహుటీన సంఘటనా స్థలం చేరుకుని దండోరా వేయించడానికి నువ్వు ఎవర్రా గ్రామాల మధ్యన తగవు పెట్టడానికా అనీ పూజారి కుమ్మరి బాలశివుడును నోటికి వచ్చినట్లు అవమానకరంగా దుర్భాషలాడారనీ, నీమీద కేసు చేస్తే ఎవ్వర్రా నిన్ను కాపాడేది, అనీ బెదిరించాడనీ, దండోరా వేయించమని చెప్పినందుకు వేయించాననీ, తన స్వార్థం ఏమిలేదనీ పూజారి తెలిపారు. అయితే తమకు చెప్పిన వారు ఒక్కరు పల్లెత్తి మాట్లాడలేదు, జీవితంలో ఒక్కరితో ఒక్క మాటపడలేదనీ, మానసిక బాధతో కృషిపోయాననీ పురుగుల మందు సేవించాననీ పూజారి బాలశివుడు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున పురుగుల మందు పూజారి సేవించడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నారనీ కుటుంబసభ్యులు తెలిపారు.

**ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్రను వివరాణ :** పూజారి బాల శివుడు దండోరా వేయించి రెండు గ్రామాల మధ్య వైరుద్యాలను ఎందుకు సృష్టిస్తున్నావనీ, ఏమైనా వుంటే ఇరువురు వచ్చి పోలీస్‌ల దృష్టికి తీసుకుని రావాలని చెప్పాననీ ఎవ్వరిని కూడాను దుర్భాష లాడలేదనీ ఎస్ఐ తెలిపారు.

# ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఆదోని ఇంచార్జి

**: ఆదోని పార్థసారథి.. నువ్వు ఎంత తిన్నావో.. 162 సర్వేనెంబర్‌లో ఏంటో బయటకు పడుతుంది**

**ఆదోని క్రైమ్ మార్చ్ 27 ప్రభాతవార్త :** నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే పార్థసారథి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఆదోని ఇంచార్జి సాయి ప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కబ్జాలకు సాయి ప్రసాద్ రెడ్డి పాల్పడ్డారని సందర్భం వచ్చిన ప్రతిసారి ఎమ్మెల్యే ఆరోపించడం తగదన్నారు దమ్ముంటే విచారణ చేయించి నిజాలు ప్రజలకు తెలియజేయాలని లేని పోనీ ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు 162 సర్వే సర్వే నంబర్లు భూమి కబ్జా అయిందని ఎమ్మెల్యే పదేపదే చెబుతున్నారని ప్రభుత్వం వారిదే అధికారులు వారి మాటే వింటారని విచారణ చేసి నిరూపించాల్సింది పోయి గాలి మాటలు మాట్లాడడం తగదన్నారు అధికారం చేపట్టి రెండేళ్లయిన ఆదోనికి ఏ మాత్రం నిధులు తెచ్చారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. నటన చేయడంలో కమల హసన్ ను మించిపోయారని ఎమ్మెల్యే పార్థసారథి పై ఆగ్రహం వ్యక్తం చేశారు దుర్మార్గుడు అంటూ తనను



సంబోధించడం సమంజసం కాదన్నారు ఆదోనిలో అక్రమాలకు తెరలేపింది ఎవరు అన్నది ఆదోని ప్రజలకు తెలుసు అన్నారు ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిదని లేనియెడల తగని మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**నందికొట్కూరు, మార్చి 27, ప్రబాతవార్త:** ఈ నెల 28న నందికొట్కూరు పురపాలక సంఘం నందు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆధ్వర్యంలో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ జి. వెంకటరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 28న అసెంబ్లీ అత్యవసర సమావేశాల కారణంగా రద్దు చేయడమైందని కమీషనర్ తెలిపారు.

# వైసిపి లో చురుకైన వ్యక్తులు మరణించడం బాధాకరం

**: ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి**



**డోన్ మార్చి 27 ప్రభాతవార్త :** డోన్ పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చురుకుగా పాల్గొంటున్న అనారోగ్యంతో జాకబ్ పాల్ ప్రమాదవశాత్తు బస్సు యాక్సిడెంట్ లో వలి భాష మృతి చెందడం బాదకరమని డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ వివాహ అధ్యక్షులు పోస్ట్ ప్రసాదులు అన్నారు శుక్రవారం మృతి చెందిన వారి కుటుంబాలు దగ్గరకు వెళ్లి మృతదేహాలకు నివాళులర్పించి వారి కుటుంబాలకు వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని ఆ కుటుంబాల తనియులకు వైసీపీ నాయకులు మృతి చెందిన కుటుంబాల కు వైసిపి పార్టీ నాయకులు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి సీనియర్ నాయకులు కటిక మహేష్ మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఊరూరా శ్రీరామ నవమి వేడుకలు..!

**: భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం**



**ఎమ్మిగనూరు క్రైం, మార్చి 27 ప్రభాతవార్త :** అఖిల ప్రపంచానికి ఆరాధ్యుడైన శ్రీరాముడి జన్మదినం సందర్భంగా శ్రీరామ నవమి వేడుకలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఊరులోనూ రామాలయాలను అందంగా సింగారించుకుంది. ఆలయాలను మామిడి తోరణాలు, పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయాల్లో కల్యాణవేదికలు ఏర్పాటు చేసి సీతారామ కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఆలయం శ్రీరామనామంతో మార్మోగింది. సీతారాములను అలంకరించి వేద పండితులు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించగా భక్తులు భక్తితో వీక్షించి తరించారు. శ్రీసీతారామ ఆలయాలతో పాటు, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, భజనలు జరిగాయి. భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో వెలసిన ఆలయాల్లో శ్రీ సీతారామ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అష్టోత్తర, మహాపూజ, మంగళహారతులు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీరామ నామాన్ని జపిస్తూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. వెంకటాపురం కాలనీ యందు రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల్లో అన్నప్రసాదాలు, బెల్లంతో తయారు చేసిన పానకాలు అందజేశారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**డోన్ మార్చి 27 ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండగ సందర్భంగా డోన్ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరాముల దేవాలయం దగ్గర అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని శ్రీరామునికి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు డోన్ మండలంలో కమలాపురం గ్రామంలో ప్రత్యేకత ఉంటుంది శ్రీరామనవమి పండుగను అంగరంగ వైభవంగా మూడు రోజులు పాటు నిర్వహిస్తారు గ్రామంలో పోటాపోటీగా గ్రామ ప్రజల ఐక్యతతో ప్రజాప్రతినిధులు పండగను పురస్కరించుకొని గ్రామంలో ప్రజలను ఆకర్షించడానికి జబర్దస్త్ టీములను వివిధ రకాల భక్తి స్వరాలు వినిపించే సింగర్లను పిలిపించి ప్రజలను సంతోషపరుస్తారు మండలంలో కమలాపురం అంటే ప్రత్యేకంగా శ్రీరామనవమి పండుగ ఘనంగా జరుగుతుంది. అదేవిధంగా వెంకట్ నాని పల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన రాములు దేవాలయంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పూజ నిర్వహించారు గ్రామంలో కూడా కబడ్డీ పోటీలను బండలాగు పోటీలలో నిర్వహించడం జరుగుతుంది గ్రామంలో కూడా ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ రూపాలలో స్పాన్సర్లు చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నారు ప్రతి గ్రామంలోనూ రాములు దేవాలయం లేకపోతే ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర వెళ్లి ప్రజలు పూజ నిర్వహిస్తూ ఉన్నారు శ్రీరామనవమి పండుగను జరుపుకుంటున్న వివిధ గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టదిట్టమైన డి.ఎస్.పి ఆధ్వర్యంలో పోలీస్ బృందం బందోబస్తు నిర్వహిస్తున్నారు

